01ATP30F_01ATP30F.qxd 30-06-2025 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 01 జూలై 2025 పేజీలు : 04

గత కమిషనర్ పై విచారణకు కౌన్సిల్ సిద్ధం - బాలయ్య పై వైస్ చైర్మన్ సెటైర్లు

వివరాలు వెల్లడిస్తున్న చైర్మన్, కమిషనర్ , వైసిపి కౌన్సిలర్లతో టిడిపి సభ్యుల వాగ్వాదం

హిందూపురం జూన్ 30 ప్రభాతవార్త

కొద్దిరోజుల కిందటి వరకు హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గాపనిచేసిన సంఘం శ్రీనివాసులు నిబంధనలకు విరుద్ధంగా దాదాపు కోటిరూపాయలవరకు చెక్కులరూపంలో కాంట్రాక్టర్లకు చెల్లించారని ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని ఈ ఉదంతంపై విచారణ జరిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ శివకుమార్ పట్టుపట్టగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అందుకు సమ్మతిస్తూ అవసరమైన చర్యలు తీసుకో వాలని కమిషనర్ మల్లికార్జున కు సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం జరిగింది. కౌన్సిల్ ప్రారంభం కాగానే చైర్మన్ రమేష్ ప్రతిపాదించిన మేరకు పెహెల్గాం దాడిలో మృతి చెందిన వారికి, ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం చెందిన మురళి నాయక్ కు కౌన్సిల్ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తంచేసింది. వైసిపిసభ్యుడు శివకుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ శుభ్రంచేసే ట్రాలీల మరమ్మతులకు రూ. 10 లక్షలు, ఇలాంటి అనేక వాటికి దాదా పు కోటి వరకు గత కమిషనర్ చెక్కుల రూపంలో ఇచ్చాడని, నిబంధనలు ఏమి చెబుతున్నాయని కమిషనర్ మల్లికార్జునను వివరణకోరారు. సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ కమిషనర్ 5 లక్షల లోపు మాత్రమే చెక్కులు ఇవ్వవచ్చని మల్లికార్జున స్పష్టం చేశారు.

వైసీపీ సభ్యుల డిమాండ్ మేరకు చైర్మన్, కమిషనర్ ఈ చెల్లింపులపై విచారణ జరుపుతామని కౌన్సిల్‌వేదికగా ప్రకటించారు. అంతేకాకుండా మున్సిపాలిటీల్లో డీసెల్టింగ్ కోసం రూ.80 లక్షలు సింగిల్‌టెండర్‌కే పనులు కేటాయించారని, సెకండ్ కాల్‌నుకూడా నిబంధనల ప్రకారం ఎందుకు పిలవలేదని శివ అధికారులను నిలదీశారు. వైస్ చైర్మన్ జబివుల్లా మాట్లా డుతూ దీనిపై రేపటిరోజు రికార్డు పూర్వకంగా వివరణ ఇస్తామని కమిషనర్ బదులిచ్చారు. ఎయిర్టెల్ సంస్థ పట్టణంలో దాదాపు 30కిలోమీటర్లమేర కేబుల్ వేయడానికి ఎంత మొత్తం మునిసి పాలిటీకి చెల్లించారని ప్రశ్నించగా సమాధానం సరిగా చెప్పకుండా అధికారులు తడబ డ్డారు. మరోవైపు వైస్ చైర్మన్ బలరామిరెడ్డి తనదైన శైలిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బాలయ్య ఓసిని మాలో ఒక వైపే చూడు.. రెండో వైపు చూడాలనుకోవద్దు.. అనే డైలాగు చెప్పారని అయితే బాలయ్య సినిమాల వైపు మాత్రమే చూస్తూ.. హిందూ పురం నియోజకవర్గం వైపు చూడడం లేదని సెటైర్ వేశారు. టిడిపి సభ్యుడు రాఘవేంద్ర వెంటనే లేచి గట్టిగా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిం దూపురం అభివృద్ధికి బాలయ్య ఎనలేని కృషి చేస్తున్నారని ఇలా వ్యక్తిగతంగా విమర్శలు చేయవద్దని కోరగా మద్దతుగా మరో సభ్యుడు సతీష్ కూడా మాట్లాడారు. వైసీపీ సభ్యులు అంతా ఏకమై బాలయ్య పై విమర్శల దాడి చేస్తుండగా కొన్ని నెలల కిందట వైసీపీ నుంచి టిడిపిలోకి జంప్ చేసిన కౌన్సిలర్లు మాత్రం మౌనంగా ఉండడం.. ఆ విమర్శలను ఎంజాయ్ చేయ డం ఆసక్తికరంగా మారింది. చైర్మన్ రమేష్ మాట్లా డుతూ ఎమ్మెల్యే పై విమర్శలను ఖండిస్తూ పురం అభివృద్ధి కోసం ఎంతో చేస్తున్నారని రూ. 92.50 కోట్లు విడుదల చేయించారని గుర్తు చేశారు. బలరాం రెడ్డి ఇతర అంశాలపై మాట్లాడుతూ నింకంపల్లి రోడ్డులో శారద మున్సిపల్ పాఠశాల సమీపంలో కర్ణాటక మద్యం విక్రయాల వల్ల విద్యార్థులు, మహిళలపై మం దు బాబులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ ఎక్సైజ్, సివిల్ పోలీసులకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ వెంకట నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతినెల కౌన్సిల్ మీటింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి అంశాన్ని మున్సి పల్ చైర్మన్ ఏకపక్షంగా రాటిపై చేయడం తగదని విమర్శించారు. కౌన్సిల్ విభక్షనేత ఆసిఫ్ మాట్లాడుతూ వార్డుల పర్యటనకు వచ్చినప్పుడు స్థానిక కౌన్సిలర్లకు కనీస సమాచారం అధికారపక్షం ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయగా ఇకనుంచి అలా జరగకుండా చూస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. మరో కౌన్సిలర్ మల్లికార్జున మాట్లాడుతూ ఏడాదికిందట పరిగి రోడ్డు నిర్మా ణానికి ఎమ్మెల్యే బాలయ్య భూమి పూజ చేసిన ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. ఎజెండాలోని 23 అంశాలతో పాటు టేబుల్ అజెండాలోని మూడు అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కౌన్సిలర్లతోపాటు డిఇ దస్తగిరి, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ స్టాంపు కుంభకోణంలో కొత్త కోణం

మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుమారుడు టిడిపి అధికార ప్రతినిధి మారుతి చౌదరి ఉన్నట్లు ఆరోపణ

కళ్యాణదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈస్టాంపు కుంభకోణంలో కొత్త కోణం బయటపడినట్లు కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. కళ్యాణదుర్గం పట్టణములోని బోయ వీరప్ప అలియాస్ బాబు కు చెందిన మీసేవ కేంద్రంలో పనిచేస్తున్న మోహన్ బాబు అనే వ్యక్తి వద్ద టిడిపి అధికార ప్రతినిధి మారుతి చౌదరి పలుమార్లు ఫోన్లో మాట్లాడినట్లు తమ కార్యకర్తలు వెల్లడైనట్లు కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొనడం గమనార్హం. మీ సేవలో పని చేస్తున్న మోహన్ బాబు వద్ద నుండి 10 ఇస్ స్టాంప్ డాక్యుమెంట్లను మారుతి చౌదరి సేకరించారని

టిడిపి అధికార ప్రతినిధి మారుతి చౌదరి

కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు

అందులో 4 ఈ స్టాంపులు ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలప్మెంట్ కంపెనీకి సంబంధించినవిగా గుర్తించినట్లు డి.ఎస్.పి పేర్కొనడం కళ్యాణదుర్గం ప్రాంతంలోనే కాకుండా కేసులో మరో కోణంలో మలుపు తిరిగినట్లు చర్చలు సాగుతున్నాయి. ఈ స్టాంపుల కొనుగోలుకు సంబంధించి ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలప్మెంట్ కంపెనీ తగినంత రుసుము చెల్లించి ఈస్టాంపులను సేకరించినట్లుగా గుర్తించినట్లు తెలిపారు.

ఏది ఏమైనా మారుతి చౌదరి ప్రమేయంతో ఈ స్టాంపుల కుంభకోణం రాజకీయంగా కొత్త మలుపు తిరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదని స్థానిక ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. డి.ఎస్.పి రవిబాబు తమ విచారణలో మోహన్ బాబు విచారణలో స్టాంపులు మారుతి చౌదరి స్వీకరించుకున్నట్లు తెలిపారు. వీటిలో నాలుగు స్టాంపులు ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలప్మెంట్ కంపెనీకి చెందినవిగా ఉన్నట్లు డి.ఎస్.పి పేర్కొనడం గమ్మునార్హం. స్టాంపుల కుంభకోణం ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడక తప్పదు.

తాడిపత్రికి వెళ్లేందుకు పెద్దారెడ్డికి ఆంక్షలు ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వండి

- సమన్వయ కర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే బాధ్యత ఆయనపై ఉంది

- హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి - ఎస్పీని కోరిన వైసిపి ముఖ్య నేతలు

అనంతపురం సిటీ, జూన్ 30 ప్రభాతవార్త

తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించకుండా ఆంక్షలు ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వాలని జిల్లా ఎస్పీ జగదీష్‌ను వైసిపి ముఖ్యనేతలు కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఏడాది కాలంగా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అనుమతించడం లేదని, హైకోర్టు సైతం భద్రత మధ్య తాడిపత్రికి పోలీసులను తీసుకెళ్లాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అమలు కావడం లేదని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. తాడిపత్రి నియోజకవర్గ సమన్వయ కర్తగా పార్టీ కార్యక్ర మాలను నిర్వహించాల్సిన బాధ్యత అతనిపై ఉందని, వెంటనే పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా ఎస్పీని కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటానిన ఎస్పీ పేర్కొ న్నట్లు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని వైసిపి ఆధ్వర్యంలో చేపట్టడం జరుగు తోందని, రాష్ట్ర వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరుగు తున్నా తాడిపత్రిలో నియోజకవర్గ సమన్వయ కర్త పెద్దారెడ్డిని పోలీసుల ఆంక్షల నేపథ్యంలో కార్యక్రమాలను చేపట్టలేక పోతున్నామన్నారు. తాడిపత్రిలో నియంత పాలన కొన సాగుతోందని విమర్శించారు. త్వరలోనే పార్టీ ఆధ్వర్య ంలో కార్య చరణ రూపొందించి తాడి పత్రిలో పార్టీ కార్యక్రమాలను చేపట్టే దిశగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 175 నియోజ కవర్గాల్లో లేని ఆంక్షలు కేవలం తనపైనే విధిం చడం సరికాదన్నారు. లా అండ్ ఆర్డర్‌ను పోలీసులు రక్షిం చాలని ఆయన కోరారు. ప్రజా స్వామ్యంలో గెలుపు, ఓటము లు సాధారణమని, ప్రజా ప్రతి నిధులుగా ఎన్నికైన వారు కక్ష సాధింపులకు ఆస్కారం ఇవ్వ రాదని, అయితే అందుకు భిన్నంగా తాడిపత్రిలో కక్షసాధింపు చర్యలు తారా స్థాయికి చేరా యని ఆయన పేర్కొన్నారు. తన ఐదేళ్ల పాలనలో తాడిపత్రి ఘట నలపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రభాకర్‌రెడ్డి కూడా సమయం, వేదిక చెబితే తాను వెళ్తానన్నారు. జేసి ప్రభాకర్‌రెడ్డి సతీ మణిపై తాను చేయి చేసుకున్నట్లు ఆమె చెబితే తాడిపత్రికే వెళ్లనని ఆయన స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నియో జకవర్గంలో కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తి బాధ్య తలు నిర్వహిస్తున్నా అక్కడ ఎటువంటి అభ్యంతరాలు చెప్పడం లేదన్నారు. అయితే దేశంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా తాడిపత్రిలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో అరాచకాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని లా అండ్ ఆర్డర్ లేదని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న వైసిపి ముఖ్య నేతలు

కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 660 అర్జీలు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందచేసిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, డిఆర్ఓ మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మలు 660 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌కు సంబంధించిన సిఎంఓ, డిప్యూటి

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సిఎంఓ, ఎంపి, ఎమ్మెల్యే, ఎంఎల్‌సి నుండి వచ్చిన అర్జీల పెండింగ్ అంశాలపై ముందుగా అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి బియాండ్ ఎస్ఎల్ఎకు వెళ్లకుండా అర్జీలను సకాలంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. పరిష్కారానికి అవకాశం లేని పక్షంలో అర్జీదారులకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ద్వారా తెలపాలని, ఐవిఆర్ఎస్ ద్వారా అర్జీదారుల ఫీడ్‌బ్యాక్ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కార్యాల యం సమీక్షిస్తుందని, ప్రజల సంతృప్తి స్థాయి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రాంతంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మహిళలకు ఇబ్బందులు ఉంటే వసతులు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఎంపిడిలు పర్యవేక్షించి ఎక్సెల్ షీట్‌లో పంపాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి రోజు ఒక కోర్టు కేసును పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూలై మాసానికి సంబందించి అందరూ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ మరియు రేషన్ పంపిణీ పర్యవేక్షించాలని, తహశీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు తదితర సంబంధిత అధికారులు పాల్గొనాలని సూచించారు. జూలై, ఆగస్ట్ నెలల్లో పదోన్నతులు పొందే, లేదా ఖాళీల భర్తీకి సంబంధించి పూర్తి ఫైల్స్‌ను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పరిష్కారం అందించండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా ,జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి

ఎంతో నమ్మకంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని గ్రీవిన్స్ హాల్లోబిప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, రామ సుబ్బయ్య, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారిగా ప్రజల నుండి పుట్టపర్తి71, పెనుకొండ87, ధర్మవరం75, కదిరి 33 మొత్తం 266 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ఆరు పోస్టులకు...172 దరఖాస్తులు నేడు, రేపు దరఖాస్తులు పరిశీలన

సెక్రోరియల్ పోస్టుల భర్తీ పారదర్శకంగా జరిగేనా?

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో ఖాళీగా ఉన్న సెక్రోరియల్, అసిస్టెంట్ సెక్రోరియల్ పోస్టులకు భారీ పోటీ నెలకొంది. సెక్రోరియల్ పోస్టులు ఏఎమ్ఓ, అసిస్టెంట్ సెక్రోరియల్ పోస్టులు అసిస్టెంట్ ఏఎంఓ (కన్నడ), అసిస్టెంట్ సిఎంఓ, అసిస్టెంట్ ఐఈడి, ఏఎస్ఓ, అసిస్టెంట్ అలెస్కో పోస్టులు భర్తీకి ఈనెల 23వ తేదీ ఏపిసి నోటిఫికేషన్ ను విడుదల చేయడం జరిగింది. ఈనెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరణకు గడువు ఇచ్చారు. గడువు ముగిసేనాటికి 172 దరఖాస్తులు వచ్చాయని ఏపిసి శైలజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎంఓ 37, అసిస్టెంట్ ఏఎంఓ కన్నడ 14, అసిస్టెంట్ సిఎంవో 48, ఏఎస్ఓ 13, అసిస్టెంట్ ఐఈడి 14, అసిస్టెంట్ అలెస్కో 45 మొత్తం 172 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల ఒకటి ,రెండున సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిర్వహిసామన్నారు. ఆ తర్వాత అభ్యర్థులను ఇంటర్వ్యూలకి ఎంపిక చేస్తామని, త్వరలోనే ఇంటర్వ్యూలు తేదీలు ప్రకటిస్తామని తెలిపారు. ఈ నియామక ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని, ఇందులో ఏలాంటి ఒత్తిళ్లకు తలోగ్గమని ఏపిసి తెలిపారు. పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరిగినా? గత ఏడాది ఆగస్టు 1న అనంతపురం సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో ఖాళీగా ఉన్న 8 సెక్రోరియల్,అసిస్టెంట్ సెక్రోరియల్ పోస్టులకు జిల్లాకలెక్టర్‌ద్వారా నోటిఫికేషన్ విడుదల అయింది. అయితే అందులో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 6 మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఉత్తర్వులు కోసం జాబితాను జిల్లా కలెక్టర్ ఎస్పీడికి పంపించడం జరిగింది. అయితే కొందరు ప్రజా ప్రతినిధులు ఉత్తర్వులు రాకుండా ఉన్నత అధికా రులపై ఒత్తిడి చేసినట్లు సమాచారం. కొంతకాలం తర్వాత నలుగురు అభ్యర్థులను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఎంపిక ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ సమక్షంలో పారదర్శకంగా జరిగింది. అయితే కొందరు ఆశవహులు తాము ఎంపిక జాబితాలో లేము అని తెలుసుకొని ఆ ఉత్తర్వులను నిలుపుదల చేసేలా జిల్లా విద్యాశాఖ అధికారిపై కూడా ఒత్తిడి చేయడం జరిగింది. కొంతకాలం తర్వాత ఆ నలుగురిలోని ఇద్దరు అభ్యర్థులు జాయిన్ అయ్యేలా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిసిడిఓ గా కవిత, అసిస్టెంట్ ఏఎంఓ జనరల్ గా ఫణిరాజ్ జాయిన్ అయ్యారు. ఏఎమ్ ఓ గా ఎంపికైన ఆనందభాస్కర్ రెడ్డి తనకు ఆ పోస్ట్ వద్దని లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. అలాగే అసిస్టెంట్ అలెస్కోగా ఎంపికైన గురుముని కృష్ణ హెచ్ఎం గా పదోన్నతపై వెళ్లారు. అందువలన ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. గత నోటిఫికేషన్ లో ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఆ విధంగానే తాజా నోటిఫికేషన్లో కూడా ఎంపిక ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా,పారదర్శకంగా నిర్వహిస్తారా? లేదా ? అన్నది వేచి చూడాల్సిందే.

పిటీషనర్లు సంతృప్తి చెందేలా చట్టపరంగా చర్యలు తీసుకోండి

పిటీషనర్‌తో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

పిటీషనర్లు సంతృప్తి చెందేలా వారి సమస్యలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార

-జిల్లా పోలీసు కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 91 పిటీషన్లు

-జిల్లా ఎస్పి పి.జగదీష్

వేదిక కార్యక్రమానికి 91 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పి ఆదేశించారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు అనంతపురం అర్బన్ మరియు రూరల్ డిఎస్పిలు శ్రీనివాసరావు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధమే హత్యకు కారణం

ఇద్దరు నిందితుల అరెస్టు : డి.ఎస్.పి.

హిందూపురం జూన్ 30 ప్రభాతవార్త

నిందితుల అరెస్టు చెబుతున్న డి.ఎస్.పి.

హత్యకు ఉపయోగించిన వేట కొడవలి

లేపాక్షి మండలం మైదుగోళంలో ఇటీవల జరిగిన బోయ రవి హత్యకు కారణం వివాహేతర సంబందమే అని అని హిందూపురం డి.ఎస్.పి మహేష్ వెల్లడించారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 24 నుంచి తన కొడుకు కనిపించడం లేదని రవి తండ్రి అశ్వ తప్ప పోలీసులకు ఫిర్యాదు చేయగా 25వ తేదీ మిస్సింగ్ కేసు లేపాక్షి పోలీస్ స్టేషన్లో నమోదు కావడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఆ తర్వాత మృతుడి భార్య గీత పోలీస్ స్టేషన్ కు వచ్చి తన భర్తను బోయ గోవింద రాజు, బోయ ఆనంద్ హతమార్చారని ఫిర్యాదు చేసింది. దీంతో మిస్సింగ్ కేసును హత్య కేసుగా నమోదు చేయడం జరిగిందన్నారు. బోయ ఆనంద్ భార్యతో రవి వివాహేతర సంబంధం కలిగి ఉండగా ఇకనుంచి ఇలాంటివి వదిలివేయాలని గోవిందరాజులు, ఆనంద్ చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో రవిని హత్య చేయాలని పథకం రూపొందించి మద్యం సేవించేందుకు అతడిని ఒక బయలు ప్రదేశానికి తీసుకెళ్లి పథకం ప్రకారం అంతకుముందు అక్కడే ఉంచిన వేటకొడవలి ని తీసుకొని రవి వెనకవైపు నుంచి తలను నరికి వేశారు. దీంతో మొండెం నుంచి తల వేరు పడింది. అక్కడే ఉన్న నీటి కుంటలో శవాన్ని పడవేసి వెళ్లిపోయారు. ఆదివారం నిందితులను అరెస్టు చేసి సోమవారం కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారని తెలిపారు. ప్రెస్మీట్లో సిఐలు జనార్ధన్, కరీం, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఉన్నారు.

ఆర్టీసీ డిఎం రామచంద్రనాయుడు సేవలు చిరస్మరణీయం

పదవీ విరమణ సన్మాన సభలో టీటీడీ అవదాని "మేడసాని మోహన్,

కళ్యాణదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త :

డిపో మేనేజర్ రామచంద్ర నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, పాకాల, తిరుపతి ప్రాంతాలలో సమర్థ వంతంగా పనిచేసి, పదవి విరమణ చేస్తున్న తిరుపతి డిపో వేనేజర్ రామచంద్ర నాయుడు సేవలు చిరస్మరణీయమని టీటీడీ అవధాని వేండ సాని మోహన్, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగుల సంఘ కార్య వర్గ సభ్యులు కిషోర్ పేర్కొన్నారు. తిరుపతిసెంట్రల్ బస్ స్టేషన్ డిపో మేనేజర్ రామచం ద్రనాయుడు పదవీ విరమణ సన్మాన, వీడ్కోలు సభ ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో శతావదాని, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ మేడసాని మోహన్ ఆధ్యాత్మిక ఉపన్యాసం, మాజీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగుల సంఘ కార్యవర్గ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, ఏపీఎస్ ఆర్టీసీ డైరెక్టర్ చెంగల్ రెడ్డి, తిరుపతి రీజనల్ మేనేజర్ జగదీష్, అర్జున్ లు ప్రసంగిస్తూ వృత్తినే దైవంగాభావించి పనిచేసిన నాయుడు, క్రమశిక్షణకు మారు పేరని, అందరి అభిమానాన్ని చూరగొన్న నాయుడు పదవీ విరమణ ఉద్యోగ జీవితానికే కానీ సేవకు కాదని అన్నారు. నాయుడు 35 సంవత్సరాల పాటు నిబద్ధతతో విధులు నిర్వహించడంలో సతీమణి లలితమ్మ పాత్రకూడ ఉందనిఅన్నారు. ఈసందర్భంగా ఆర్టీసీ అధికారు, సిబ్బందితోపాటు బందుమిత్రులు ఘనంగాసన్మానించి జ్ఞాపికలు అందజేశా రు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ఓబుళరాజు, ఆర్‌టిసి కంట్రోలర్స్ శ్రీరాములు, మర్రిస్వామి, విశేషంగా తరలివచ్చిన ఆర్టీసీ డిపోల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు

పదవీ విరమణ పొందిన ఈవో ఆర్డీకి ఘన సన్మానం

కంబదూరు, జూన్ 30, ప్రభాతవార్త

పదవి విరమణ అధికారి గూడెన్నను సన్మానిస్తున్న దృశ్యం

కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవో ఆర్డీగా, ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేసిన గూడెన్న తన ప్రభుత్వ విధుల నుండి సోమవారం పదవీ విరమణ పొందారు. మండల పరిషత్ సమావేశపు భవనం నందు పదవీ విరమణ కార్యక్రమాన్ని కార్యాలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, పలువురు అధికారులు, బంధుమిత్రులు పదవి విరమణ పొందిన ఈవో ఆర్డీ గూడెన్నను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అధికారులు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం సహజమన్నారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగంలో గూడెన్న ఇన్ ఛార్జ్ ఎంపీడీవోగా, ఈవో ఆర్డిగా అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వారు పదవి విరమణ అధికారికి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు, కంబదూరు ఎంపీడీవో, సూర్యనారాయణ, స్థానిక అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య, ఇతర మండలాల ఎంపీడీవోలు ధనుంజయనాథ్ రంగనాయకులు విజయభాస్కర్, ఏపిఎం రాజశేఖర్, కంబదూర్ సర్పంచ్ తనయుడు గంగాధర, ఎంపీపీ తనయుడు భీమేష్, పంచాయతీ కార్యదర్శులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించండి

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 30 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు వింటున్న ఆర్డీవో జీ వసంత బాబు

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం రోజు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ వసంత బాబు , డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. ఈ కార్యక్రమం లో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

బాల్యవివాహాలు కలిసికట్టుగా అరికడదాం

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

డి. హిరేహాళ్, జూన్ 30, (ప్రభాతవార్త)

బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరం ఐకమత్యంతో కలిసికట్టుగా నడుం బిగిద్దామని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం డి. హిరేహాళ్ మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆయన పోలీసులు, వీఆర్వో లతో కలిసి పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టడానికి గ్రామ ప్రజలు సహకరించాలని, చైల్డ్ లైన్ సిబ్బందికి సమాచారం అందజేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ప్రజలు ప్రతి ఒక్కరు శుభ్రతను పాటిస్తే ఆరోగ్యవంతమైన వాతావరణం లో జీవనం సాగించవచ్చని దీంతో వ్యాధులను అరికట్టవచ్చని తాసిల్దార్ తెలిపారు. జనావాసుల మధ్య, ఇళ్ల సమీపాల్లో వృధా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తాసిల్దార్ చెప్పారు. పోలీస్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వారు తెలియజేశారు. సైబర్ క్రైమ్, పోక్సో చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు తలారి ఎన్నప్ప, తలారి చిదానంద, ఆ కాలనీ యువకులు పాల్గొన్నారు.

వెటరన్ జర్నలిస్టులకు గౌరవ పెన్షన్‌గా రూ.20వేలు ఇవ్వాలి

వృద్ధాప్యంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

రాష్ట్ర వెటరన్ జర్నలిస్టుల సమావేశంలో తీర్మానం

విజయవాడ(కళ్యాణదుర్గం) జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర వెటరన్ జర్నలిస్టుల సమావేశంలో వక్తలు ప్రసంగిస్తున్న దృశ్యం

సుదీర్ఘకాలం పత్రికా రంగంలో పనిచేసి, సమాజ హితం కోసం అక్షర యోధులై క్రమించి పదవీ విరమణ చేసిన వెటరన్ జర్నలిస్టులను పౌరులుగా గుర్తించి గౌరవ పెన్షన్ గా రూ.20లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెటరన్ జర్నలిస్టుల రాష్ట్ర వేదిక విజ్ఞప్తి చేసింది. విజయవాడ ప్రెస్ క్లబ్ లో వెటరన్ జర్నలిస్టుల రాష్ట్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామారావు, వెంకటరత్నం సారధ్యంలో సోమవారం రాష్ట్ర జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వెటరన్ జర్నలిస్టులు మాట్లాడుతూ కర్ణాటక అస్సాం కేరళ ఇతర రాష్ట్ర ప్రాంతాలలో రూ. 15వేల నుండి రూ. 20వేల వరకు పెన్షన్లను మంజూరు చేస్తున్న వైనాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలన్నారు. జాతీయ వెటరన్ జర్నలిస్టుల ఫోరం ప్రతిపాదించినట్టుగా రూ. 20వేలు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వయోభారం మీద పడిన సందర్భం లో వెటరన్ జర్నలిస్టు లు పడుతున్న వేదనలు, ఆవేదనలను సమీక్షించారు. పెన్షన్ తో పాటు వృద్ధాప్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన ఆరోగ్య పథకాలు, వైద్య చికిత్సల కోసం పట్టణాలకు వెళ్లేందుకు వీలుగా రాష్ట్రస్థాయి ఆర్టీసీ, రైల్వే లలో రాయితీ ప్రయాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 50 సబ్సిడీతో జిల్లా కేంద్రాలలో పక్క గృహాలను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల నుండి వెటరన్ జర్నలిస్టులు ఆజాద్, లక్ష్మీనారాయణ, బావిశెట్టి, కళ్యాణదుర్గం లింగప్రసాద్, ఫోటో జర్నలిస్ట్ మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో సాధారణ ప్రజలకు అందని వైద్య సేవలు

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 30 ప్రభాతవార్త

వృద్ధురాలి కాలికి ఉన్న బ్యాండేజ్ ను తొలగిస్తున్న వృద్ధురాలి కూతురు

కళ్యాణదుర్గం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్యసేవలు అందడంలేదని రోగులు అంటున్నారు. రోగులు ఆసుపత్రికి వస్తే వారికి వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఓ వృద్ధురాలి కాలికి గాయం కావడంతో సోమ వారం డ్రెస్సింగ్ చేయించుకోవడానికి వచ్చి న వృద్ధురాలికి తనతో వచ్చిన రోగి బంధు వును మీరే కట్లు విప్పుకుని క్లీన్ చేసుకోవా లని నర్స్ అసభ్యంగా అన్నారన్నారు. సాధారణ ప్రజలు రోగులకు వైద్య సేవలు ఎలా అందిస్తారని కట్లు విప్పుతూ బాధితులు వాపోయారు. రోగులతో అధిక వసూళ్లు కు పాల్పడుతున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి తెలిపారు .దినిపై డాక్టర్లకు పిర్యాదు చేసిన మేము కూడా గతంలో చాలా ఆమెకు చెప్పాము అయినా కూడా వినడం లేదని తెలిపారు.. దినిపై ఉన్నతాధికారులు స్పందించి డ్యూటిలో నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పదవి విరమణ పొందిన రహంతుల్లాని సన్మానించిన నాయకులు

హెచ్ఎంను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

కనేకల్లు జూన్ 30 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రం దిగువగేరులో గల ఉర్దూ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రహమతుల్లా పదవీకాలం పూర్తి కావడంతో సోమవారం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాషా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం పదవీ విరమణ పొందిన తర్వాత ఉద్యోగి పదవీకాలంలో చేసిన మంచి పనులు బోధించిన విద్య వలన ప్రయోజనం పొందిన విద్యార్థులు భవిష్యత్తు మన కళ్ళ ముందు కనబడుతుంది అన్నారు. పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు రహంతుల్లాకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప మాజీ ఎంపీపీ కవిటు మాబు రాయదుర్గం మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాషా తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోగా మర్రిస్వామి సేవలు అభినందనీయం తహసిల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం జూన్ 30 ప్రభాతవార్త

సన్మానం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

సన్మానం చేస్తున్న జడ్పిటిసి కన్వీనర్

మండల పరిధిలోని పిల్లలపల్లి రెవెన్యూ వీఆర్వోగా పనిచేస్తున్న కరణం మర్రిస్వామి పదవి విరమణ పొందారు. దీంతో మండల కేంద్రము లోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జడ్పిటిసి ప్రభావతమ్మ తెదేపా మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి పదవి విరమణ పొందిన మరి స్వామిని పూలమాలవేసి చాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం తహశీల్దార్ ఆర్.సుమతి, కంబదూరు తహసిల్దార్ బాలకిషన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీ నాథ్ రెడ్డి, ఆర్ఐ నాగిరెడ్డి , రెవెన్యూ సిబ్బంది, మరి స్వామిని సన్మానించి ఆయన రెవెన్యూకు చేసిన సేవలను కొనియాడారు రెవెన్యూలో మచ్చలేని వీఆర్వో గా ప్రజలకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్న మరి స్వామికి ప్రజలు వారు చేసిన సేవలకు ఘనంగా సత్కరించారు.

నూతన ఎంపీడీవో రంగనాయకులును సన్మానించిన ఎంపీపీ

బ్రహ్మసముద్రం జూన్ 30 ప్రభాతవార్త



ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీపీ దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం ఎంపీడీవోగా రంగనాయకులు బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను సోమవారం ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి కాలువతో సన్మానించారు.

రీ సర్వే డిప్యూటి తహశీల్దార్‌గా రవితేజ

చిలమత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త

బాధ్యతలు చేపట్టిన రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ రవితేజ

చిలమత్తూరులో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్‌గా రవితేజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కదిరి నుండి సాధారణ బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రీ సర్వే పనులు వేగవంతంగా, సమర్థవంతంగా సాగేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు పారదర్శకతతో కూడిన సేవలు అందించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

ప్రజలకు నేరాలపై అవగాహన కల్పిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ హరిప్రసాద్

చిలమత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మలకుంట ఎస్సి కాలనీలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కలిసి సోమవారం సందర్శించి పౌర హక్కుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టం, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల దుష్పరిణామాలు, మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కాని స్టేబుల్ హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, కానిస్టేబుల్ నాగరాజు, వెంకటేష్, జనసేన నాయకులు లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి విద్యార్థి మృతి

లేపాక్షి, జూన్ 30 ప్రభాతవార్త

జశ్వంత్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మట్టి ట్రాక్టర్‌పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి జశ్వంత్ (20) అనే విద్యార్థి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. ఉప్పరపల్లి చెరువు నుండి ట్రాక్టర్‌లో మట్టిని పొలాలకు తరలిస్తున్నా రు. గ్రామ సమీపంలో ట్రాక్టర్ వెళుతుండగా కొందరు విద్యార్థులు ఇంజన్‌లో కూర్చొని వెళుతున్నారు. ట్రాక్టర్ కుదుపులకు గురికావడంతో జశ్వంత్ కింద పడ్డాడు. పిల్లలు కేకలు పెట్టేలోపు జశ్వంత్ ట్రాక్టర్ కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు జశ్వంత్‌ను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం జశ్వంత్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఉప్పరపల్లి చెరువు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ కుమారుడు జశ్వంత్ మదనపల్లిలో పాలిటెక్నిక్ డిప్లమో చివరి సంవత్సరం చదువుతున్నాడు.

గుండెపోటుతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మృతి

గుంతకల్లు, జూన్ 30 ప్రభాతవార్త

గుండెపోటుతో మృతి చెందిన మంజునాథ్ (ఫైల్‌ఫోటో)

విద్యుత్ శాఖలోని రూరల్ సెక్షన్‌లో అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మంజునాథ్ (41) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మూడు రోజుల క్రితం మంజునాథ్‌కు గుండెపోటు రావడంతో కర్నూలు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రెండు రోజుల క్రితం సర్జరీ చేశారని, కోలుకోలేక మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు వున్నారు. విషయం తెలుసుకున్న ఏడిఇ నాగేంద్ర మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా గత ఆరు నెలల క్రితం మంజునాథ్ కుమారుడు కూడా మృతి చెందడం గమనార్హం. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

సినీ ఫక్కీలో ఇద్దరు రైతుల నుండి రూ.2.26 లక్షలు దోపిడి

-పోలీస్ స్టేషన్ ముందు యూనియన్ బ్యాంకువద్ద రూ.88వేలు

-క్లాక్‌టవర్ కూడళిలో నగల దుకాణంవద్ద మరో రూ.1.38 లక్షలు

-బంగారం తాకట్టుపెట్టి ద్విచక్రవాహనాల బ్యాగుల్లో పెట్టిన నగదు అపహరణ

-బాధిత రైతుల్లో ఒకరిది మోపిడి..మరొకరిది చీకలగుర్కి గ్రామం

వివరాలు వెల్లడిస్తున్న మోపిడికు చెందిన రైతు గొర్తి శ్రీనివాసులు,వివరాలు వెల్లడిస్తున్న చీకలగుర్కికు చెందిన రైతు ఓబులేసు, కూరగాయల బండ్లవద్ద వివరాలు తెలుసుకొంటున్న పోలీసులు

యూనియన్ బ్యాంకువద్ద ద్విచక్రవాహనం నుండి నగదు బ్యాగును తీసుకొంటున్న దొంగ (సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం)

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త

సినీ ఫక్కీలో ఇద్దరు రైతుల నుండి దొంగలు 2.26 లక్షల రూపాయలు నగదు దోచుకెళ్లిన ఘటనలు ఉరవకొండ పట్టణంలో సోమవారం కలకలం రేపాయి. ఇరువురు రైతులు వివిధ అవసరాల కోసం వేరు వేరు బ్యాంకుల్లో బంగారం తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని తమ ద్విచక్రవాహనాల బ్యాంకుల్లో నగదును ఉంచిన క్రమంలో రైతుల కదలికలను నిషితంగా పరిశీలిస్తూ వస్తున్న దొంగలు చాకచక్యంగా నగదు అపహరించుకొని వెళ్లారు. వివరాల్లోకి వెళితే...ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన వృద్ధ రైతు గొర్తి శ్రీనివాసులు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు వైపునగల యూనియన్ బ్యాంకులో బంగారం తాకట్టుపెట్టి 88వేల రూపాయలు రుణం తీసుకొని బయటకువచ్చి తన ద్విచక్రవాహనం బ్యాగులో నగదు ఉంచి ఏదో పనినిమిత్తం తిరిగి బ్యాంకులోకి వెళ్లి బయటకు వచ్చి చూస్తే వాహనం బ్యాగులో నగదు మాయం అయింది. విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామానికి చెందిన ఓబులేసు అనే మరో రైతు తన భార్య సులోచనతోపాటు ఉరవకొండకు వచ్చి తన కొడుకు ఇంజనీరింగ్ ఫీజు కోసం పోలీస్ స్టేషన్ వెనుకవైపునగల స్టేట్ బ్యాంక్‌లో 3 తులాల బంగారం తాకట్టుపెట్టి 1.38 లక్షల రూపాయలు రుణం తీసుకొని క్లాక్‌టవర్ కూడళిలోని ఒక బంగారు దుకాణం వద్ద ద్విచక్రవాహనం ఆపి కూరగాయలు కొనగోలు చేస్తున్న సమయంలో వాహనంలోని నగదు బ్యాగును ఆపహరించారు. ఈ రెండు దొంగతనాలకు ఒకే ముఠాకు చెందిన సభ్యులే చేసి ఉంటారని తెలుస్తోంది. బాధిత రైతుల పిర్యాదుల మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. దుకాణాలు, బ్యాంకుల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. కాగా యూనియన్ బ్యాంకువద్ద ద్విచక్రవాహనంలో ఉంచిన నగదును నీలిరంగు చొక్కా, జీన్స్ ప్యాంటు ధరించి టోపి పెట్టుకున్న వ్యక్తి ఒకరు దొంగలించే దర్జాగా నడుచుకొంటూ వెళ్లిన దృశ్యాలు అక్కడి ఒక దుకాణం సీసీ కెమరాలో నమోదయ్యాయి.

నేటి నుంచి ఆచార్య తూమాటి దొణప్ప శతజయంత్యుత్సవాలు

-సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నేడు సభా కార్యక్రమాలు-ఆచార్య తూమాటి దొణప్ప స్వగ్రామం ఉరవకొండ మండలం రాకెట్ల

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త

ఆచార్య తూమాటి దొణప్ప

పండిత పరిశోధకులు, విమర్శ కాగ్రేసరులు, భాషాశాస్త్ర నిపుణు లు, పాలనాదక్షులు తెలుగు విశ్వ విద్యాలయం మొదటి వైస్ ఛాన్సలర్ ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమై ఏడాదిపాటు కొనసాగనున్నాయి. శత జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చాలని వారి కుటుంబ సభ్యులు, వారితో అనుబంధం కల్గిన కొంద రు పెద్దలతో తెలుగు విశ్వవిద్యాలయంలోని మరికొందరు అభిమానులతో ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటైంది. జూలై 1న తెలుగు విశ్వ విద్యాలయంలోని డా॥నందమూరి తారక రామారావు కళామందిరంలో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో తిమ్మక్క, సంజీవప్ప 1926 జూలై 1వతేదీన జన్మించిన దొణ తిమ్మరాయచౌదరి పేరు కాలక్రమేనా తూమాటి దొణప్పగా స్థిరపడింది. ఆచార్య తూమాటి దొణప్ప పాఠశాల విద్య ఉరవకొండ, వజ్రకరూరులో కొనసాగింది. 1948లో అనంతపురంలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన1949-53దాకా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బీఏ (ఆనర్స్) చేశారు. అదే విశ్వ విద్యాలయంలో 1954లో ఎంఏ (తెలుగు) పూర్తి చేసి ఆయన పూణేలోని దక్కన్ కాలేజీలో భాషాశాస్త్రంలో శిక్షణ పొందారు. 1965లో 'వైకృత పద స్వరూప నిరూపణం' అనే అంశంపై ఆచార్య గంటి జోగి సోమయాజులు పర్యవేక్షణలో పరిశోధనచేసి ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి పీహెచ్‌డీ పట్టాపొందారు. ఈపరిశోధకు విశ్వవిద్యాల యంల ఉత్తమ పరిశోధన అవార్డును ప్రకటించింది. 1982లో ఆయన రచించిన తెలుగు హరికథా సర్వస్వం గ్రంథానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు డి.లిట్ ప్రధానచేశారు. వీరు విద్యార్థిదశలో చదువులన్నింటిలో ఉత్తమ శ్రేణి గుర్తింపుపొంది,పలురకాల బహుమతులు గెలుసుకొన్నారు. వజ్రకరూరు లో ప్రాథమిక విద్యాభ్యాసంచేసేరోజుల్లో నాటకాలలో వేషాలు కూడా వేశారు.

ఉద్యోగ ప్రస్తానం..1958లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖలో లెక్చరర్ ఉద్యోగంతో ఉద్యోగ ప్రసానాన్ని ప్రారంభించిన ఆచార్య తూమాటి దొణప్ప 1970లో తెలుగుశాఖ అధిపతి అయ్యారు. 1976లో నాగార్జున విశ్వ విద్యాలయంలోకి ప్రవేశించి అక్కడ తెలుగు శాఖాధిపతిగా, రిజిస్ట్రార్‌గా, ప్రిన్సిపాల్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు. పాతికేళ్ళకుపైగా బోధనా రంగంలో పనిచేశారు. 1985లో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా స్థాపించిన తెలుగు విజ్ఞాన పీఠానికి ఆయన్ను ప్రత్యేకాధికారిగా నియమ

శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో విలువ, అనుబంధ భావనపై ఫ్యాకల్టీ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాల (స్వయం పరిపాలిత) సోమవారం నాడు విలువ, అనుబంధ భావన అనే అత్యంత ప్రాముఖ్యమైన అంశంపై ఫ్యాకల్టీ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఎస్‌బిఎన్ సంస్థల నిర్వహణ మండలి ఆధ్వర్యంలో, బోధనా, బోధనేతర సిబ్బంది యొక్క మానసిక ఆరోగ్యం, సంస్థ పట్ల అనుబంధం, వ్యక్తిగత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిర్వహించడం విశేషం. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, రిసోర్స్ పర్సన్‌గా హైదరాబాదు నుండి విచ్చేసిన ప్రముఖ ప్రేరణాత్మక ప్రసంగికుడు, లైఫ్ కోచ్ క్రియేటర్ కృష్ణ పాల్గొన్నారు. తన పరిజ్ఞానం, అనుభవం, ఆలోచనాత్మక ప్రసంగం ద్వారా ఆయన సిబ్బందిలో విలువ, అనుబంధ భావనను అభివృద్ధి చేశారు. వ్యక్తిగత జీవితం, ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను గౌరవంగా భావించి, పరస్పరం గౌరవించుకుంటూ, సహకరిస్తూ ముందుకు సాగడం ఎంత అవసరమో ఆయన ఉదాహరణలతో స్పష్టంగా వివరించారు. బోధనా, బోధనేతర సిబ్బంది పరస్పర గౌరవం, వినయం, సహకారం, అనుభూతి పూరిత సంభాషణ ద్వారా ఒకతాటిపై కలిసికట్టుగా పనిచేసే సంస్కృతిని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆయన ఇచ్చిన ప్రాక్టికల్ సూచనలు, జీవితపు సంఘటనలు, ఆత్మపరిశీలనకు ప్రేరేపించే చర్చలు కార్యక్రమాన్ని ఎంతో ప్రత్యేకంగా మార్చాయి. కార్యాచరణలతో కూడిన ఈ ఉపన్యాసం, పాల్గొన్న సిబ్బందిలో తాము ఈ సంస్థలో ఒక భాగమనే భావనను, తమ పని విలువైనదే అనే నమ్మకాన్ని బలపరిచింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. సిరివరం ఆదినారాయణరావు ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం, అందరికీ ఆత్మపరిశీలనకు, మానసికంగా బలపడటానికి, సంస్థ పట్ల కొత్తగా అనుబంధాన్ని పెంపొందించుకునే అవకాశంగా నిలిచిందని అందరూ భావించారు.

మాట్లాడుతున్న లైఫ్ కోచ్ క్రియేటర్ కృష్ణ

విద్యా సంవత్సరం మొదలు అయినా ప్రారంభం కానీ డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్..?

- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం అయిన ప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు. ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తి అయ్యి డిగ్రీ చేరాలని విద్యార్థులు ఆశతో ఉన్నప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలిలో ఇద్దరి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల విద్యార్థి జీవితాలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల అడ్మిషన్లు నిలిచిపోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీలకే నేటికి ఇన్చార్జి పరిపాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కానీ ఉన్నత విద్యలో కొంతమంది అవగాహన లోపం వలన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారని తక్షణమే విద్యార్థులకు లాభం చేకూరేటువంటి డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ అడ్మిషన్లను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు పవన్ విజయ్ చిన్న కార్తీక్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుల్లాయి స్వామి

పంచాయతీరాజ్‌ని బలహీన పరచాలని చూస్తే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతాం - వెన్నపూస రవీంద్రారెడ్డి

- కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసిన వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం నాయకులు

అనంతపురము, జూన్ 30 ప్రభాతవార్త బ్యూరో

వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యోగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ..దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థని ఇంత బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడ లేవని కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులని సైతం టీడీపీ నేతలు దోచుకుంటున్నారని, కేంద్రం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ నిధులని కూడా దారి మళ్ళించిన చరిత్ర ఈ కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. కలెక్టర్ వినోద్ దృష్టికి తీసుకెళ్లి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బసవరాజు, బండి కిరణ్, సంయుక్త కార్యదర్శులు సీవీ రంగారెడ్డి, సాదిక్ వలి నియోజకవర్గ అధ్యక్షులు మూలి లోకనాథ్‌రెడ్డి, విజయకుమార్, తిప్పేస్వామి, తిక్కస్వామి, భూతవి సుధాకర్, యోగేష్‌రెడ్డి, చిన్న రంగారెడ్డి జడ్పీటీసీ జె. చంద్రకుమార్, ఈశ్వరయ్య, నాయకులు కుమెత్త చంద్రశేఖర్‌రెడ్డి, రుద్ర నంద యాదవ్, రవి కుమార్, ప్రసాద్ గౌడ్, రమేష్, అంజి యాదవ్, బండి పవన్, గోవిందా రెడ్డి, ఎర్రిస్వామి, అది నారాయణ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎంఎంపీలు, వైస్సార్సీపీ పంచాయత్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఎస్వి కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించండి

- డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామం ఎస్సీ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని సోమవారం సివిల్ రైట్స్ డేలో తహశీల్దారు శేషారెడ్డికి డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప వినతిపత్రం అందజేశారు. చిన్న జలాలపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం తహశీల్దారు శేషారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు హాజరయ్యారు. బండారు కుళ్లాయప్ప ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు, స్మశాన వాటిక సరిహద్దులు పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దారు శేషారెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత తొందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, ఎల్లప్పుడు తాను అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి కాలనీలో తిరుగుతూ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని పరిశీలించి వెంటనే మురుగు నీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరప్ప, ఆర్ఐ భాను, హాస్టల్ వార్డెన్ నాగరాజు, రామాంజినేయులు, గ్రామస్తులు కోయగూర పెద్దన్న, సుధాకర్, ఎరిస్వామి, ఓబుళపతి, వెంకటరమణ, నల్లన్న, వెంకటలక్ష్మి, అనిత, నర్సమ్మ, సులోచన, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటిని పరిశీలిస్తున్న శేషారెడ్డి

తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బండారు కుళ్లాయప్ప

సజ్జలను కలిసిన జిల్లా మైనార్టీ నేతలు

అనంతపురం సిటీ, జూన్ 30 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణరెడ్డిని నగరానికి చెందిన మైనార్టీ నేతలు సోమవారం విజయవాడలో కలిశారు. వైఎస్సీపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మైనార్టీల సదస్సుకు నగర మేయర్ మహ్మద్‌వసీం, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాగజ్‌ఘర్ రిజ్వాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయాజ్, రాష్ట్ర సెక్రెటరీ వేముల నజీమ్, తబ్రేజ్, జిల్లా కార్యదర్శి కాజాపీర్, కార్పోరేటర్లు రహంతుల్లా తదితరులు హాజరకయ్యారు. సమావేశం అనంతరం రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణరెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో మైనార్టీ సమస్యలు, ప్రభుత్వ వైఫల్యంతో మైనార్టీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. జిల్లాలో మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న చర్యలపై వారు సజ్జల రామకృష్ణరెడ్డికి వివరించారు. సమిష్టిగా పని చేసి రాబోవు రోజుల్లో పార్టీ గెలుపులో మైనార్టీ విభాగం కీలకంగా పని చేయాలని ఆయన మైనార్టీ నేతలకు ఈ సందర్భంగా సూచించారు.

సజ్జలతో జిల్లా మైనార్టీ నేతలు

జర్నలిస్టు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి ముందుంటాం

- జైబీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రామప్ప నాయక్

కూడేరు, జూన్ 30 ప్రభాతవార్త

జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం కూడేరు మండల ం లో ఉన్నటువంటి కూడేరు జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్పనాయక్ మాట్లాడుతూ.. జర్నలిస్ట్ కుటుంబాలకు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి జై భీమ్‌రావు భారత్ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడు తున్న జర్నలిస్ట్‌లకు ఈ ప్రభుత్వాలు గుర్తించడం లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.వీర నాగరాజులు, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వేమన జైభీమ్ రావ్, భారత్ పార్టీ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న రామప్ప నాయక్

అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు రూ.20వేలు అందించాలి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20వేలు, నేతన్న నేస్తం పథకం కింద చేనేత కార్మికునికి 36వేలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం రైతు, చేనేతసంఘం ఆధ్వర్యంలో శింగనమల సిపిఐ కార్యాలయం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత మండల కార్యదర్శి నేసే మధు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద రైతుల, చేనేత కార్మికుల సమస్యను పరిష్కరించాలని వారు ధర్నాను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం రైతులను, చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు కోరారు. ఖరీఫ్‌లో పంట సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు, అయితే వారి వద్ద నగదు లేక వడ్డీ వ్యాపారులనుంచి అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు చేనేతరంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల చేనేతరంగం కనుమరుగు అయ్యే పరిస్థితి ఉందని, వెంటనే చేనేత రంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఆగస్టు 7వ తేదిన అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగామగ్గం నేస్తు న్న ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి రూ.24 వేలరూపాయలు వారి బ్యాంకు ఖాతాకు జమా చేసేవారని, నేడు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో చేనేత కార్మికునికి రూ.36వేలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికలు ముగిసి ఏడాది పాలన పూర్తి అయినా ఇప్పటి వారి ఖాతాల్లో నగదు జమా చేయలేదని, ఇప్పటికైనా పథకాన్ని పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కార్య దర్శి భయన్న, చేనేత మండల అధ్యక్షులు సి.రాధకృష్ణ, సిపిఐ మండలస హాయ కార్యదర్శి చికెన్ బాషా, మునిస్వామి, వెంకటరెడ్డి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, జయరామ్ నాయక్, రామాంజినేయులు, ఆదెన్న, గురుప్రసాద్, మధురెడ్డి, శివశంకర్, రామాంజినేయులు, నాగరాజు, దస్తగిరి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెన్నప్ప యాదవ్

బుదేడులో పౌరహక్కులపై అవగాహన సదస్సు

గార్లదిన్నె, జూన్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బుదేడు గ్రామ ఎస్సీ కాలనీలోని ఆర్డిటి పాఠశాల నందు సోమవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని గార్లదిన్నె తహసీల్దార్ బి.ఈరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ కబ్జా, రస్తా సమస్యలు, బియ్యం కార్డులు, సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై ఎస్సీ కాలనీ ప్రజలతో చర్చించారు...బరీలలో బోర్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో కొత్త నీటి ట్యాంక్ అవసరం, పక్కా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక పాఠశాలను కృష్ణాపురం గ్రామ పాఠశాలలో కలిపి బుదేడు గ్రామంలోనే ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని ప్రజలు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బుదేడు విఆర్ఓ రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం

కూడేరు, జూన్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సబ్జెక్టు ఉపాధ్యాయుడున కొనకొండ్ల ఈశ్వరయ్య సోమవారం రోజున పదవీ విరమణ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈశ్వరయ్య నాగలక్ష్మి దంపతులను అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశ చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ వ్యక్తిగతంగా ఈశ్వరయ్య తన అనుభవాలను పాఠశాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కొనకొండ్ల ఈశ్వరయ్యదంపతులను సన్మానిస్తున్న దృశ్యం

విద్యుత్ చార్జీలు తగ్గించాలి - సిపిఎం డిమాండ్

పుట్లూరు, జూన్ 30 ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించాలని, అలాగే గృహాలకు ఏర్పాటు చేయనున్న స్మార్ట్‌మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కడవకల్లు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి మాట్లాడుతూ ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు, కరెంట్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద రైతులు కూలీలకు కరెంటు చార్జీలు చాలా ఎక్కువగా వస్తున్నాయని వారు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, జె.పెద్దయ్య, వి.కుల్లాయప్ప, నాగముని, రంగయ్య, గంగయ్య, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

కారుణ్య నియామకాల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో కారుణ్య నియామకాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల భర్తీకి అవసరమైన చెక్ లిస్ట్ తయారు చేయాలన్నారు. ఏదైనా నియామకం చేసినప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏఓ అలిగ్జాండర్, డిప్యూటి తహశీల్దార్లు మారుతి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ జగన్మోహన్‌రెడ్డి పదవి విరమణ సత్కారం

ఆత్మకూరు జూన్ 30 ప్రభాతవార్త

తపాలశాఖలో సుమారు మూడున్నర దశాబ్దాలుగా కురుగుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పాటిల్ జగన్మోహనరెడ్డిని ఆత్మకూరు పోస్ట్‌మాస్టర్ ,సిబ్బంది పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల కాలంగా కురుగుంట గ్రామంలో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందారని, విధుల పట్ల అంకిత భావంతో చిత్తశుద్ధితో సేవలు అందించారని, తనకు అప్ప గించిన ప్రతి పని పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పి యం నాగభూషణ, తపాల సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డిని సత్కరిస్తూన్న తపాల సిబ్బంది, కుటుంబ సభ్యులు

సిఫారసులతో సెక్రోరియల్ పోస్టులు భర్తీకి ప్రయత్నం

- రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవి ఉజ్వల్

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్ష ప్రాజెక్టులో సెక్రోరియల్, అసిస్టెంట్ సెక్రోరియల్ పోస్టులు భర్తీ చేయడానికి తన సొంత విదానాలను, ఆలోచనలతో, జిఓలకు, రూల్స్‌కు విరుద్ధంగా ప్రజాప్రతినిధుల డైరెక్షన్స్‌లో అడ్డంగా భర్తీ చేయడానికి అధికారులు నిర్ణయించి వారికి అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవి ఉజ్వల్ సోమవారం గ్రీవెన్స్‌లో అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సెక్రోరియల్ పోస్టుల భర్తీలో అకడమిక్ మార్కులకు 85 పాయింట్స్ పెట్టి, ఇంటర్వ్యూలకు 15 పాయింట్స్ పెట్టి ఇంటర్వ్యూలో అవకత వకలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వారికి కావలసిన పోస్ట్ ఇవ్వ డానికి అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. కావున సమగ్రశిక్ష ఏపిసి తీరు అత్యంత దారుణమని, కావున సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ తన తీరు మార్చుకొని రూల్స్ ,జీవోలు అందరికీ సమానంగా వర్తిం పజేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతిపత్రం అంజదేస్తున్న నాయకులు

ఫోక్సో కేసులో ముద్దాయి అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

యాడికి, జూన్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంకాలమ్మ కాలనీలో నివసిస్తున్న బోయ ఆదెప్పను ఫోక్సో కేసులో సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట జూదము తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి పదవీవిరమణ

యాడికి, జూన్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రభుత్వ నేత్రవైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న గాదిరాజు మధుసూదనరాజు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పదవీవిరమణ చేశారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా దాదాపు 40 సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఆయన పనిచేశారు. 1993 నుండి నేటి వరకు 32 సంవత్సరాలుగా తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు పరిధిలో, తాడిపత్రి ఆసుపత్రిలో విజన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఈ ఐ కేంద్రంలో, దృష్టి, కంటి వెలుగు కార్యక్రమాల్లో కంటి వైద్య అధికారిగా నిరవధికంగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ సాయిసుమంత్‌రెడ్డి, మలేరియా ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ జుబేదా, హెచ్ఎస్ఏఆర్‌పి గౌడ్, మద్దిలేటి, శరత్, సిబ్బంది, తదితరులు ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందించారు.

మధుసూదన్‌రాజును సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కల్వర్టు తొలగింపు

తాడిపత్రిటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 27వ వార్డు పరిధిలోని ఉమాదేవి ఆసుపత్రికి వెళ్లే దారిలో ప్రజలకు ఇబ్బందిగా వున్న కల్వర్టును తొలగించారు. 27వ వార్డులో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించినప్పుడు ఉమాదేవి ఆసుపత్రికి వెళ్లే దారిలో ప్రజలకు

04ATP30_04ATP30.qxd 30-06-2025 PM 11:08 Page 1

శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు, పి.ఎఫ్ చెల్లింపుల కొరకు నిధుల విడుదల - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

అనంతపురము, జూన్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలోని శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు, పి.ఎఫ్ చెల్లింపుల కొరకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకానికి సంబంధించి రూ.374.46 లక్షలు, మడకశిర నియోజకవర్గంనకు రూ.250 లక్షలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

ఇప్పటివరకు కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర కార్మికులకు సంబంధించి 202425 సంవత్సరమునకు సంబంధించి పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగినవనీ, గతములో ఆగివున్న 5 నెలల పి.యఫ్ బకాయిలు కూడా చెల్లించడం జరిగినదని, మిగిలివున్న బకాయిలు కూడా త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్మికులను దృష్టిలో ఉంచుకొని నిధులను విడుదల చేయడం జరుగుతున్నదని, మిగిలిన నిధులు కూడా త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. కనుక ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని కార్మి కులు ఇకనైనా సమ్మె మానుకొని స్కీమును పనిచేయించడంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా టీచర్ రమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు

కూడేరు, జూన్ 30, (ప్రభాతవార్త)

ఒకనాడు సైనికునిగా దేశానికి సేవలు అందించి నేడు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు ఎన్నో ఏళ్ళు విద్యాబుద్ధులు చెప్పిన టీచర్ రమణారెడ్డి సేవ లను కొనియాడారు. కూడేరు మండలం జల్లిపల్లి లో జిల్లా పరిషత్ హై స్కూల్లో సోషల్ మాస్టర్ గా పనిచేసిన ఎం. రమణారెడ్డి పదవీ విర మణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ కవిత అధ్యక్షతన జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణా రెడ్డి, భారతీ దంప తులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, బంధుమిత్రులు పూల మాలలు, పట్టు వస్త్రాలు, మెమెంటో లతో ఘనం గా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి హైస్కూ ల్లో పనిచేసి పదవి విరమణ పొందిన రామకృష్ణ, వెంకటేశ్వర బాబు, రమ ణారెడ్డి సోదరులైన రిటైర్డ్ లెక్చరర్ రామ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితర ఉపాధ్యాయులు, బంధు మిత్రులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎం .రమణారెడ్డి ఉపాధ్యాయునిగా, సైనికుడిగా దేశానికి చేసిన సేవలు వేలకట్ట లేనివిని అభిప్రాపడ్డారు. కొత్తచెరువు గ్రామానికి చెందిన ఏం రమణారెడ్డి 1982లో ఆర్మీలో చేరి 18 ఏళ్ల పాటు దేశానికి ఎనలేని సేవలు అందించా రని కొనియాడారు. ఆర్మీ నుంచి బయటకు వచ్చిన తర్వాత 2002లో బిఈడి చేసి 2003లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఇప్పటివరకు సేవలంది ంచారని, పదవీ విరమణ తర్వాత కుటుంబం సభ్యులతో సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ తమ వంతు సమాజ సేవ చేయాలని పలువురు అభిప్రాయ పడ్డారు. రిటైర్డ్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన రామిరెడ్డి మాట్లాడుతూ నాకంటే చిన్న సోదరుడైన రమణారెడ్డి ఇంటర్లోనే ఆర్మీలో చేరి మా చదువుల కోసం ఎంతో ఆదుకున్నాడని, మా తల్లిదం డ్రులను తమ పిల్లలకు కంటే ఎక్కువగా చూసుకున్నారని కొనియాడారు.

పదవీ విరమణ చేసిన టీచర్ రమణారెడ్డిని సన్మానిస్తున్న జల్లిపల్లి హైస్కూల్ ఉపాధ్యాయ బృందం

ఎమ్మార్పీఎస్ బలోపేతమే పరమావధి

ః గ్రామగ్రామాన అణగారిన వర్గాల వాదన వినిపించాలి - కమిటీల ఏర్పాటుతో ఎమ్మార్పీఎస్ మరింత పటిష్ఠం - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి చిన్న సుబ్బారావు మాదిగ

యాడికి(తాడిపత్రి), జూన్ 30, ప్రభాతవార్తః

గ్రామ గ్రామాన అణగారిన వర్గాల వాదన విని పించేలా ఎమ్మార్పీఎస్ బలోపేతానికి గ్రామ,మండల స్థాయి కమిటీలు పనిచేయాలని, కమిటీల ఏర్పాటుతో ఎమ్మార్పీఎస్ మరింత పటిష్ఠం కానుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి చిన్న సుబ్బారావు మాదిగ తెలిపారు. సోమవారం మండల పరిధి లోని వేములపాడు ఆర్డీటీ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన యాడికి మండల నూతన కమిటీ ఏర్పాటు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళి కపై చర్చలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ ఆధ్వర్య లో పార్టీలోకి విద్యావం తులైన యువ తను తీసుకొనివచ్చి బడుగు, బలహీ న వర్గాల్లో చైతన్యం నింపాలని ఆయన నూతన కమిటీలకు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా లో యాడికి, కూడేరు మండలాల్లో మాత్రమే చురుకైన ఎమ్మార్పీఎస్ నాయ కత్వం ఉందని, వారి సూచనలు, సలహాలను అనుసరిస్తూ నూతన మండల కమిటీ ముందుకు పోవాలని, ఎస్సీ సామాజిక వర్గ చైతన్యం కోసం నిరం తరం పాటు పడాలని చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. జులై 7న జరిగే 31వ ఆవి ర్భావ దినోత్సవంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనేలా కమిటీలు కృషి చేయాలని ఆయన సూచించారు. మండల నూతన కమిటీలో ఎమ్మార్పీ ఎస్ గౌరవాధ్యక్షునిగా శ్రీనివాసులు(కమల పాడు), అధ్యక్షునిగా బాలు(కో నుప్పల పాడు),ఉపాధ్యక్షునిగా పెద్దరాజు(పచ్చా రుమేకలపల్లి),అధికార ప్రతినిధిగా చిరంజీవి(వేములపాడు), కార్య నిర్వహక అధ్యక్షునిగా మేకల మురళి (పిన్నే పల్లి),ప్రధాన కార్యదర్శిగా జానకి రాముడు (కమలపాడు),కార్యదర్శిగా అనిల్(వేముల పాడు),కో శాధికారిగా విజయ్(వెం గన్నపల్లి), కార్యవర్గ సభ్య లుగా అనిల్,శివ,ప్రవీణ్, విష్ణు,మహేష్, హరి,కుళ్లా యప్ప,నల్లప్ప, మహేంద్ర, మోహన్,రవి తదితరు లను ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసిం హులు, సూర్యుడు,రామాంజి నేయులు,కుళ్లా యప్ప,ఆదినారాయణ, చిన్నరాముడు, కంబగిరి,వెంకట్రా ముడు,శ్రీరాములు ,ప్రేమ సాగర్,శివన్న, శేఖర్,శ్రీనివా సులు, గంగరాజు (బద్రి) తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాట్లలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఎమ్మార్పీఎస్ యాడికి మండల నూతన కమిటీ సభ్యులు

జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగత ంగా పరిశీలించాలని జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లకు తెలియచేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయ ని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు.

ప్రతివారం జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఒక పిజిఆర్ఎస్ అర్జీని వ్యక్తిగతంగా వెళ్లి ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఎస్‌డిసిలు, ఆర్డీఒలు రోజు ఏం చేస్తున్నారు అనే వివరాలను వాట్సాప్ ద్వారా తెలియచే యాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీతో పాటు ఎంక్వయిరీ రిపోర్ట్, ఎండార్స్ మెంట్, గ్రీవెన్స్ వివరాలు అందచేయాలన్నారు. ప్రతి నెలా మొదటి వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో బాగా పని చేసిన అధికా రులను అభినందించాలన్నారు. అర్జీదా రులకు అందించే ఎండార్స్‌మెంట్‌లో తేదీతో సహా వివరాలు వుండాలని, అర్జీదారుల వాట్సాప్‌కు ఎండా ర్స్‌మెంట్ వెళ్లాలని, ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి యాదృచ్ఛికంగా ఫోన్ చేసి తనిఖీ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పాల్గొన్న అధికారులు

బినామి అద్దె గదుల అక్రమాలపై నిగ్గు తేల్చండి

- కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

కదిరి, జూన్ 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీకి సంబంధించిన అద్దె గదుల్లో బినామీలు ఎక్కువ మంది ఉన్నారని, ఈ అక్రమాలపై నిగ్గు తేల్చాలని కౌన్సిలర్ ఫయాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అజెండాను చదివి వినిపించారు. అనంతరం 26వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్ మాట్లాడుతూ.. కొరియర్ మార్కెట్‌లో మున్సిపల్ కార్యాలయం ముందు అద్దె గదులు బినామీలు తీసుకుని తక్కువ టెండర్లను పాడి ఎక్కువ ధరలకు ఇతరులకు ఇ వ్వడంతో గదులు ఖాళీ అయ్యాయన్నారు. వీటి ఫలితంగా మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందన్నారు. వీటిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి కో సం సమావేశంలో ప్రశ్నించినప్పుడు వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీ లించి వచ్చే సమావేశం లోగా వాటికి సమాధానం చెప్పాలని, అయితే అధికా రులు వీటిపై దృష్టి సారించకపోవడం, అభివృద్ధి ముందుకు సాగడం లేదన్నా రు. పట్టణంలో ఏ వార్డులో చైసినా పారిశుద్ధ్య లోపం అధికంగా ఉందని, వీటి వలన దోమలు ఎక్కువై ప్రజలు రోగాల భారిన పడుతున్నారని, పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే 14వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ.. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైందని, వీటి వలన రాత్రి పూట వీధుల్లోకి వెళ్తే ప్రజలు, చిన్న పిల్లలు గాయాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందే పరిస్థితి ఏర్పడు తోంద న్నారు. వీటిపై మున్సిపల్ కమిషనర్ స్పందించి సమావేశం దృష్టికి కౌన్సి లర్లు తెచ్చిన సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్

సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు

నీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 30, ప్రభాతవార్త

కళ్యాణ్ దుర్గం పట్టణంలో 90 రోజులకు పైగా తాగునీటి సరఫరా ఆగి పోయిన పట్టించుకోని నాధుడే కరవ య్యారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మండిపడ్డారు. పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను పరి ష్కరించాలని సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద మహిళలు ఖాళీ బిందెలతో సిపిఐ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో ట్రాఫిక్ స్థంబించి పోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్య క్రమాన్ని ఆపేందుకు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ గోపాల్ మా ట్లాడుతూ త్రాగునీటి సమ స్యతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని పలుమార్లు మున్సిపాలిటీ, పంచాయతీ అధికారుల దృష్టికి తీ సుకెళ్ళినప్పటికీ నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరామరెడ్డి తాగునీ టి కార్మికులు సమ్మెలో ఉం డ డం కారణంగా నీటి సరఫరా ఆగిపోయిందన్నారు. కావున వెంటనే శ్రీరామ్‌రెడ్డి తాగునీటి కార్మికులకు జీతాలు చెల్లించి కళ్యాణదుర్గం పట్టణ ంలో నీటి సమస్యను పరిష్కరించే విధ ం గా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. త్రాగునీటి సమస్యను పరిష్క రిం చలేని పక్షంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన చేస్తున్న దృశ్యం

నేటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

ప్రజలు డెండీ బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై వుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్ నందు జిల్లా రెవెన్యూ అధికారి మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్‌తో కలసి జాతీయ డెంగీ మాసోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం నుండి 31వతేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా డెంగీ నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి డెంగీ వ్యాధి ఏ విధంగా సోకుతుంది, దాని లక్షణాలు ఎలా ఉంటాయి, దోమలు పెరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలు పుట్టకుండా నివారణ, ఇంటి పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచు కోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపట్టాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేని పాటిం చాలని వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు, పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడకుండా దోమతెరలు విని యోగించుకోవాలని, నిత్యం జ్వరం వస్తుంటే రక్త పరీక్షలు చేయించుకో వాలని డెంగీ నిర్ధారణ అయితే వెంటనే డాక్టర్లను సంప్రదించేలా అవగా హన కల్పించాలని వైద్య ఆరోగ్య అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరి యా అధికారి ఓబులు, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్‌రెడ్డి, మలే రియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూప ర్‌వైజర్లు నూర్‌బాష, శ్రీధర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ మాసోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పట్టుదలతో తహశీల్దార్ స్థాయి ఎదిగిన వ్యక్తి అనంతాచారి

- పదవీ విరమణ సభలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 30, ప్రభాతవార్త :

పట్టుదల, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకితభావంతో పనిచేసి అంచెలంచలుగా ఎదిగిన వ్యక్తి తహశీల్దార్ అనంతాచారి అన్నారు. సోమ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ అనం తాచారి, విఆర్ఓ బాలప్పల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ....తహశీల్దార్ అనంతాచారి టైపిస్టుగా ఉద్యోగంలో చేరి అంకితభావంతో పనిచేసి తహ శీల్దార్ స్థాయి వరకూ పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఆయన 39 సంవత్సరాలు కేరీర్‌లో ఎటువంటి మచ్చ లేకుండా ప్రజలకు తన సేవలను అందించారన్నారు. ఇలాంటి ఉద్యోగులు చిరకాలం ప్రజల గుండెల్లో ఉండిపోతారన్నారు. వీరి శేష జీవి తం ఆయుర్‌ఆరోగ్యాలతో సుఖవంతంగా సాగిపోవాలని ఆదేవున్ని కోరుకుంటున్నానన్నారు. అనంతరం తహశీల్దార్ అనంతాచారి, విఆర్ఓ బాలప్పకు శాలువ, పూల మాలలు వేసి పల్లె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడిఓ శివరాంప్రసా ద్‌రెడ్డి, కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ క్రిష్ణమూర్తి, టిడిపి నాయకులు నిజాం, తుమ్మల మహబూబ్ బాష, పీట్ల సుధాకర్, బూదిలి ఓబుళరెడ్డి, డాక్టర్ జాకీర్ అహ్మద్, ఇడుగుట్ట ఆంజనేయులు, చలపతి, బాలక్రిష్ణారెడ్డితో డీటి శ్రీనివాసరెడ్డి, డీలర్లు, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, విఆర్ఓ, విఆర్ఏలు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులను అభినందిస్తున్న మాజీ మంత్రి పల్లె

జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఎస్‌పి చేతుల మీదుగా సన్మానం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

పదవీవిరమణ చేసిన పోలీసుల సేవలను గుర్తు చేసుకుంటూ మూడు నుండి నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడంపై జిల్లా ఎస్‌పి పి.జగదీష్ వారికి సన్మానం చేశారు. జిల్లాలో ముగ్గురు ఎస్ఐలతో కలిపి ఐదుగురు పోలీసు అధికారుల పదవీవిరమణ సన్మాన కార్యక్రమం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమని ఎస్‌పి వెల్లడించారు. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్షన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందే లా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇన్నాళ్లు పోలీసుశాఖ, ప్రజలు, పిల్లల కోసం పని చేశారు. ఇకనుండి మీకోసం జీవించాలని, ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని ఎస్‌పి ఆకాంక్షించారు. ఎస్ఐలు రఫిక్, మసూద్‌వలీ, వెంకటేశ్వర్లు, ఏఆర్ ఎస్ఐ గంగాధర, హెడ్ కానిస్టేబుళ్లు బషీరుల్లా, ఏ.ఆర్ అదనపు ఎస్‌పి ఇలియాస్ బాషా, ఆర్ఐ మధు, సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులునాయుడులను జిల్లా ఎస్‌పి సన్మానించారు.

65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలి

- ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త

65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ వేగవం తంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో సోమవారం సాయం త్రం సివిల్ సప్లయిస్, ఉపాధి హామీ పథకం పనులు, జిఎస్‌డబ్ల్యుఎస్, తది తర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సిఎస్‌డిటిలు, ఇతర మం డల స్థాయి అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమి తమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగంగా పూర్తి చేయాలన్నారు. జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలకు సంబంధించి ఎన్‌పిసిఐ లింక్, స్కూల్ చిల్డ్రన్ మదర్ ఎన్‌పిసిఐ యాక్టివేట్, సిటిజన్ ఈకెవైసి తదితర అంశా లలో పెండింగ్ పూర్తి చేసి పురోగతి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలని, లేబర్ బడ్జెట్‌లో పురో గతి తీసుకురావాలని, ఫారం పాండ్స్, వాటర్ కన్జర్వే షన్ స్ట్రక్చర్స్ పూర్తి చేయడంపై దృ ష్టి పెట్టాలన్నారు. లేబర్ బడ్జె ట్, లేబర్‌టర్న్ అవుట్, వేజ్ సీకర్స్ రిపోర్ట్, ఫారం పాండ్స్ మంజూరు, పల్లె పు ష్కరిణి అమృత్ సరోవర్ పను లు, రూఫ్ టాఫ్ వాటర్ హార్వె స్టింగ్ స్ట్రక్చర్, తదితర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జల్ సంజయ్ జన్ భాగీదరిపై ఎంపిడిఒలు ప్రత్యేక డ్రైవ్ చేయాలన్నారు. ఆయా శాఖల అధికా రులు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై చిత్తశుద్ధితో పనిచే యాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి శైలజ, డ్వామా ఎపిడి సుధాకర్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ఆధార్ కష్టాలు అంతా ఇంతా కాదు

-పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, మండలాలతో పాటు కర్నూలు సరిహద్దు జిల్లాల నుండి బారులు తీరుతున్న జనాలు - సర్వర్ సమస్య వల్ల ప్రతిరోజు 10కి మించి ఆధార్ జరగడం లేదంటున్న సిబ్బంది

- మారుమూల గ్రామాల నుండి చంటి బిడ్డలతో టిఫిన్ క్యారియర్‌తో ఆధార్ కేంద్రానికి వస్తున్న జనాలు

యాడికి, జూన్ 30 ప్రభాతవార్త

ఆధార్ కార్డులోని చిరునామా మార్పులు చేర్పులు, పేరు మార్పు, ఆధార్ అప్‌డేట్, ఫోన్ నెంబర్‌నకు ఆధార్ లింక్ తది తర సమస్యలతో యాడికి మండల కేంద్రానికి ప్రతిరోజు వందల కొలది ప్రజలు తరలివస్తుండడం గమనార్హం. మొన్నటి వరకు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఓ ప్రైవేటు ఆధార్ కేంద్రంపై సమస్యలను పరిష్కరిస్తూ ఉపశమనం కలిగించేది. అయితే ఆ కేంద్ర నిర్వాహకుడు సమస్యల వలన మూసి వేయ డం, ఆ సమాచారం తెలియక వందల కొలది అక్కడకు తరలి రావడం సాయంత్రం వరకు వేచి చూడడం ఊసూరు మంటూ తిరిగి తమ గ్రామాలకు చేరుకోవడం పరిపాటిగా మారిం ది. అడపా దడప కొన్ని సమస్యలకు సంబంధించి స్థానికంగా ఉన్న పోస్టాఫీ స్‌లో ఆధార్ సమస్యలు తీర్చేవారు.

ప్రస్తుతం వీరి సేవలు మృగ్య మైనట్లు స్థానికులు పేర్కొంటుం డడం విశేషం. ఆధార్‌కు సంబంధించి వివిధ సమస్య లతో యాడికి పెద్దప ప్పూరు, పెద్దవడుగూరు మండలాలతో పాటు యాడికి గ్రామపంచా యతీనకు సరిహ ద్దు కర్నూల్ జిల్లా గ్రామాల నుండి కూడా తండోపతం డాలుగా తరలిరావడం చూస్తే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అధికారులు ఇట్టే పసిగట్టవచ్చు. చంటి బిడ్డల తో తల్లులు, నడవలేని వృద్ధులకు సహాయంగా పనులు వదులుకొని వారి కుటుం బీకులు, విద్యార్థులతో వారి తల్లిద ండ్రులు అన్నం బాక్సులు కట్టుకొని మరీ వస్తుండడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. విద్యార్థులకు సంబం ధించి జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు, ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు తదితర సమస్యలను నెరవేర్చుకు నేందుకు విద్యార్థులతోపాటు తమ తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంతో పెద